epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 100 | ఆదివారం | 25.08.2024



## ఊరూరా విస్తరించిన

# పిట్ట వాలని చెట్టు

### ప్రాణాంతకంగా 'కోనో కార్పస్'

అనేక వ్యాధులకు కారకం ఈ వృక్షం

తొలగించాలని ఆదేశాలు ఉన్నా.. పట్టించుకోని అధికారులు


2లో..

ఈ ఫొటో జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం.. ఎంతో పచ్చగా ఆహ్లాదకరంగా కనిపిస్తున్న ఈ చిత్రంలో ఓ ప్రమాదకర విషయం కూడా దాగి ఉంది. అదే.. 'కోనో కార్పస్' మొక్క.. మానవాళికి ప్రాణాంతకమైన ఈ చెట్లను గత తెలంగాణ సర్కారు 'హరితహారం'లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలో విరివిగా నాటించింది. అవి ఏపుగా పెరగడంతో ఇలా పచ్చదనం సంతరించుకుంది. కానీ.. ఆ పచ్చదనం అనేక వ్యాధులకు కారకం అవుతుందని తెలుసుకున్న సర్కారు వీటిని తొలగించాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. అప్పట్లో జిల్లా కేంద్రంలో ఉన్న కొన్ని చెట్లను మున్సిపల్ అధికారులు తొలగించారు. కానీ, కలెక్టరేట్ ప్రాంగణాన్ని మాత్రం అలాగే వదిలేశారు. ఈ చెట్ల కింద నిలబడాలన్న జనం జంకుతున్నారు. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

## పనుల్లో నాణ్యత పాటించాలి

- అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్
- అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

3



## సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఎల్ఆర్ఎస్‌పై స్పెషల్ ఫోకస్

3



General News

ఊరూరా విస్తరించిన

# పిట్ట వాలని చెట్టు

## ప్రాణాంతకంగా ‘కోనో కార్పస్’

### అనేక వ్యాధులకు కారకం ఈ వృక్షం

### తొలగించాలని ఆదేశాలు ఉన్నా.. పట్టించుకోని అధికారులు



**ఇది జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామం.. ఈ గ్రామంలో కూడా ‘కోనో కార్పస్’ మొక్కలను విరివిగా నాటారు. గ్రామంలోని ఏ వీధికి వెళ్లినా ప్రతి ఇంటి ముందు ఈ మొక్కలే దర్శనమిస్తాయి. ఈ మొక్కలను తొలగించాలని ఆదేశాలు ఉన్నా.. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.**

మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :

‘వృక్షో రక్షతి రక్షితః..’ వృక్షాలను మనం కాపాడితే అవి మనకు తిరిగి ఆక్సిజన్ అందజేసి కాపాడుతాయి. పర్యావరణ రక్షణలో వృక్షాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే ప్రభుత్వాలు మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించి ‘హరితహారం..’ ‘వనమహోత్సవం’.. ‘స్వచ్ఛదనం.. పచ్చదనం..’ పేరుతో కార్యక్రమాలు చేదుతూ వస్తున్నాయి. అయితే గత తెలంగాణ సర్కారు హరితహారం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కోనో కార్పస్ జాతికి చెందిన మొక్కలను విరివిగా నాటించింది. పల్లెలు, పట్టణాల్లో రోడ్లకు ఇరువైపులా ఎక్కువ శాతం ఈ మొక్కలనే నాటారు. తక్కువ కాలంలో ఎక్కువ ఎత్తు పెరిగుతాయని, అందంగా కనిపిస్తాయని వీటిని నాటారు.

#### వ్యాధులకు మూలం..

కోనో కార్పస్ మొక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పొడితో అలర్జీ , శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా సమస్యలు వస్తున్నాయని శాస్త్రవేత్తల పరిశోధనలలో తేలింది. వీటి వేర్లు భూమిలో పాతుకుపోతూ మధ్యలో అడ్డు వచ్చే కమ్యూనికేషన్ కేబుళ్లు, డ్రెయినేజీ, తాగునీటి వ్యవ స్థలను ధ్వంసం చేస్తున్నాయని, భూగర్భ జలాలను ఎక్కువగా పీల్చు కుంటుందని గుర్తించారు. దీంతొ విదేశాల్లో ఈ మొక్కను నిషేధించాయి కూడా. ఈ మొక్కతో కీటకాలు, పక్షులకు ఎలాంటి ఉపయోగం లేదని, వీటిపై పక్షులు కూడా గూళ్లు కట్టవని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. ఈ విషయాలు వెలుగు వచ్చాక ఈ మొక్కలను పెంచవద్దని తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పట్లో ఆదేశాలు జారీచేసింది. నర్సరీలలో వీటిని పెంచవద్దని, హరితహారంలో ఈ మొక్కలు నాటొద్దని, ఉన్న మొక్కలను తొగించాలని కూడా అన్ని జిల్లాల అధికారులను ఆదేశించింది. కానీ, క్షేత్ర స్థాయిలో ఈ ఆదేశాలు సరిగా అమలు కావడం లేదని తెలుస్తోంది.



**ఇది సిద్దిపేట జిల్లాలోని మద్దూరు మండలం.. ఇక్కడ కూడా ‘కోనో కార్పస్’ మొక్కలను విరివిగా నాటారు. గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఈ మొక్కలను చూస్తూ జనాలు భయందోళన చెందుతున్నారు. ప్రధాన దారిలో ఉన్న వ్యాపారులు, ప్రజలు ఈ మొక్కలను తొలగించాలని పంచాయతీ అధికారులకు విన్నవించినా రేపు మాపు అని కాలం వెళ్లదీస్తున్నారని వాపోయారు.**



జనగామ జిల్లా కలెక్టరేట్‌లో..

Local News



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- **ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి, నిడిగొండ పరిధిలో గల సర్వే నంబర్ల ఆధారంగా ఉన్న స్థలాల రెగ్యులరైజేషన్ కోసం ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు భూములు, ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) యాప్ ద్వారా స్థలాల దరఖాస్తుల వివరాలను యాప్ లో నమోదు చేస్తూ కలెక్టర్ కు వివరించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఒక్కొక్క ఎంపికలను కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయం పనిచేయాలని సూచించారు. అనంతరం రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ ఉన్న కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, వంట గదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు మంచి శుచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా తీర్చిదిద్దిన మౌలిక వసతులను చెక్ చేశారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మరింతగా పెంచాలని సంబంధిత ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు ప్రతిరోజూ బడికి రావాలని, పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకోవాలని సూచించారు. మంచిగా చదువుకుంటేనే భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ యుగంధర్, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి

- **అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** అంగన్‌వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి, ఫతేషాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, కేంద్రంలోని కిచెన్ ఏరియా, ఫ్లోరింగ్, గోడలపై బొమ్మల పెయింటింగ్, ప్రహరీ, తాగునీరు, టాయిలెట్స్ తదితరాల వంటి పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసి, బాల్య దశలోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా, ఒత్తిడి లేని విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ అంగన్‌వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ జయంతి, పీఆర్ ఏఈ శ్రీనివాస రావు, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి పాల్గొన్నారు.





## గడ్డం సమ్మయ్యకు ఘన సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య సమాచార శాఖకు అందించిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి కలవల శ్రీనివాస రావు అన్నారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో గడ్డం సమ్మయ్య దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ రవాణా సౌకర్యాలు సరిగాలేని రోజుల్లోనే మారుమూల ప్రాంతాల్లో తమ చిందు యక్షగానం కళారూపాలతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లడం, అర్థమయ్యే రీతిలో వివరించడం, అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయడంలో సమ్మయ్య పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సమ్మయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో శాఖ సిబ్బంది సంపత్, దివ్య, రేణుక, లక్ష్మీనారాయణ, కొమరమ్మ, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లదాస్ నగర్‌ను పంచాయతీ చేయాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో ఉన్న ఎల్లదాస్ నగర్ ను ప్రత్యేక గ్రామపంచాయతీగా మార్చాలని కోరుతూ కొమురవెల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఎల్లా దాస్ నగర్ ప్రజల జీపీ కోరికను తెలపడం జరిగిందని వారి సూచనల మేరకు మంత్రులకు వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ విషయంలో మంత్రులు సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నాయకులు పుర్మా ఆగం రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేష్, సనాది భాస్కర్, మంచాల చిరంజీవులు, పాల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మహిపాల్



**జనగామ, మన చౌరాస్తా :** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మహిపాల్ ముదిరాజ్ నియమిస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ప్రకటించారు. శనివారం జరిగిన బీజేవైఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిపాల్ ముదిరాజ్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని, గతంలో ఏబీవీపీ పనిచేసి విద్యరంగా సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలు నిర్వహించి యువతను సిద్ధాంతపరంగా తీర్చిదిద్దిన నాయకుడన్నారు. రాబోయే రోజులలో పార్టీ బలోపేతంలో కృషి చేస్తాయలని సూచించారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యత బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం శామీర్ పేట తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ర్యాగింగ్ యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్ గురించి వివరించారు. అనంతరం స్కూలు ఆవరణ, భోజనశాలను పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి, స్కూల్ కోఆర్డినేటర్ టి.సంధ్యారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# జయ కృష్ణా.. ముకుందా.. మురారి..!


## ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




జనగామ జిల్లాలోని పలు పాఠశాలల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలకు విచ్చేసి నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు. తెలుగు సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియజెప్పేందుకే ఈ వేడుకలు నిర్వహించినట్టు ఆయా పాఠశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి.

- మన చౌరాస్తా, నెట్‌వర్క్















## మున్సిపల్ మీటింగ్‌లో పలు తీర్మానాలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరగగా పలు అంశాలపై తీర్మానాలు చేశారు. పట్టణంలో శానిటేషన్ మెరుగుపరచుకోవాలని సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బందికి బట్టలు, సబ్బులు, నూనె మాస్కులు ఇవ్వాలని, బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో భాగంగా జేసీబీతో మొరం పోయడం, కుడి చెరువు వద్ద ఇతర పనులుపై ఆమోదం తెలిపారు. అదేవిధంగా బోనాల పండుగపై కౌన్సిల్ ఆమోదం తీసుకున్నారు. సమావేశంలో చైర్మన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల, సందుల సురేష్, ముస్త్యాల తార, పచ్చిమడ్ల సతీష్, కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్యరెడ్డి, అంజనీ దేవి, నాగేశ్వర్, జిబబేగం, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ప్రభాకర్, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న మెజిస్ట్రేట్

**చేర్యాల, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన మొదటి అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ప్రవల్లిక శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సిద్దయ్య పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా 'చిట్ల'

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** నెల్లుట్ల గ్రామ బోనాల జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బీఆర్ఎస్ నేత చిట్ల ఉపేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పండుగ తేదీలను ప్రకటించారు. ఈ నెల 31 (శనివారం), సెప్టెంబర్ 1వ తేదీ (ఆదివారం) రెండు రోజు పాటు గ్రామంలో పెద్దమ్మ తల్లీ, పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బర్ల అబ్బసాయిలు, కొయ్యడ రామచంద్రం, కొయ్యడ వెంకటరమలింగం, అంబాల యాదగిరి, బత్తిని భిక్షపతి, కోయ్యడ చెంద్రయ్య, కడకంచి రాములు, గౌరిగే మల్లేశం,



ఉప్పల సాగర్, దికొండ రాజు, దికొండ గోపయ్య, దామెర రమేష్, జోన్నుతుల సుదీర్ రెడ్డి, నల్ల కుమార్, నల్ల భాస్కర్, నర్సింగ పరుశరాములు, గంపల శంకర్, ఎదునూరి యాదగిరి, బెల్లంకొండా సోమలింగం, బయిండ్ల రాజు, పెరబోయిన మల్లయ్య, జేమ్మయ్య, సోమ్మయ్య, ఎలాబోయిన సోమయ్య, కత్తుల కుమార్, అరె సత్తయ్య, గంగారాబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** దేవరుప్పుల మండలకేంద్రంలోని జాతీయ రహదారి, ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో ఉన్న వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ సంస్థల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సృజన్ కుమార్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే బట్టల షాపులు, జ్యూయలరీ షాపులు, ఫర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు, ఫంక్షన్ హాల్స్, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. వారం రోజులలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని పలు దుకాణాల యజమానులతో పాటు



ఫార్మసిస్ట్ గుండు జ్యోతి, గ్రామీణ వైద్యులు గుండు సుధాకర్‌కు నోటీసులు అందజేశారు. ఆయన వెంట సిబ్బంది యాకేశ్, తదితరులు పాల్గొన్నారు.



# నేను పబ్లిక్ ప్రాపర్టీని కాదు..

## తాప్సీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**మన చౌరాస్తా, సినిమా :** టాలీవుడ్ నుంచి చాలా మంది హీరోయిన్స్ బాలీవుడ్ కు వెళ్లి అక్కడ పేరు తెచ్చుకున్నారు. తెలుగులో సక్సెస్ అయిన హీరోయిన్స్ హిందీలోనూ అదృష్టన్ని పరీక్షించుకుంటున్నారు. అలాంటి వారిలో తాప్సీ ఒకరు. తెలుగులో గ్లామరస్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లో మాత్రం ఫైర్ బ్రాండ్‌గా పేరుతెచ్చుకుంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో వచ్చిన ఝుమ్మందినాదం సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. అలాగే తమిళ్‌లోనూ సినిమాలు చేసింది. ప్రస్తుతం తాప్సీ తెలుగులో సినిమాలు తగ్గించింది. పూర్తి ఫోకస్ ఆమె బాలీవుడ్ పైనే పెట్టింది. 2013లో వరుణ్ ధావన్ చిత్రంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. రెగ్యులర్ హీరోయిన్‌గా వెలుగొందిన తాప్సీ.. బేబీ, పింక్, ది ఘాజీ అటాక్, బద్లా, మిషన్ మంగళ్, తప్పడ్, హసీనా దిల్రూబా, రష్మీ రాకెట్ చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. హిందీలో హీరోయిన్ సెంట్రిక్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పించింది. నటి తాప్సీ పన్ను హిందీ సినిమాతో అరంగేట్రం చేసినప్పటికీ.. తెలుగులోనూ ఈ అమ్మడి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. ఇక హిందీలో మిషన్ మంగళ్, చాంత్‌కి ఆంక్, తప్పట్, హసీన్ దిల్రూబా వంటి చిత్రాలకు మంచి అంచనాలు వచ్చాయి. ముఖ్యంగా క్రికెటర్ మిథాలీ రాజ్ బయోపిక్ గా తెరకెక్కిన శభాష్ మిథులో మిథాలీ రాజ్ పాత్రలో నటించి మంచి పేరు తెచ్చుకుంది. తాజాగా తాప్సీ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. నేను నటిని, పబ్లిక్ ప్రాపర్టీని కాదు' అంటూ నటి తాప్సీ చేసిన బోల్డ్ స్టేట్‌మెంట్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తాప్సీ ఇటీవల 'పాపరాజీ' గురించి మాట్లాడింది. ఆ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'నేను ప్రముఖ నటిని, పబ్లిక్ ప్రాపర్టీని కాదు. రెండింటికీ చాలా తేడా ఉంది. 'నో అంటే నో' అని చెబితే తెరవెనుక ఉన్న మహిళలు అంగీకరించరు. నేను మొదట అమ్మాయిని. ఆ తర్వాత నటిని. నేను ఇలా అంటున్నానుని కొందరు నన్ను తప్పుగా అర్థం చేసుకోవచ్చు. అలాంటప్పుడు ఎందుకు హీరోయిన్ గా చేస్తున్నావ్ అని కామెంట్స్ చెయ్యొచ్చు. కానీ నటన నాకు నచ్చిన వృత్తి' అని తెలిపింది తాప్సీ.